## ఎడిటర్ వ్యూ

# తెలుగునేలపై శైవమత వ్యాప్తి

చారిత్రక యుగమున శాతవాహన, చాళుక్య, రాష్ట్రకూట, కాకతీయ, అనంతర కాలమున హైందవ సంస్కృతీ సభ్యతలకు ఆలవాలమైన తెలుగు నేలలో వివిధ రాజన్యుల ఏలుబడులలో శైవమతం పరిడవిల్లింది. క్రీ.పూ.2వ శతాబ్ది నాటికే తెలుగు నేలలో శైవారాధన ఉంది. గాథా సప్తశతిలో గౌరీ, పశుపతి స్తోత్రముంది. 1వ శతాబ్దంలో శైవంలో అత్యంత ప్రాచీనమైన పాశుపత శైవాన్ని లకులీస శివాచార్యుడు స్థాపించారు. చేతికందుతున్న చరిత్ర ఆధారంగా శ్రీముకుడు కాణ్వ రాజైన సుశర్మను వధించి, మగధను ఆక్రమించి, శాతవాహన రాజ్యాన్ని స్థాపించాడని, వివిధ చరిత్రకారుల అభిప్రాయాన్ని అనుసరించి, శ్రీ.పూ.1వ శతాబ్దిగా స్పష్టమవుతున్నది. శ్రీముకుడు జైన మతాన్ని స్వీకరించి, అనేక ఆలయాలను నిర్మించాడు. శాతవాహన 17వ రాజైన హాల చక్రవర్తి, సింహళ రాకుమారి లీలావతిని సప్త గోదావరీ తీరస్థ భీమేశ్వరాలయం, నేటి జగిత్యాల జిల్లాలోని వేంపెల్లి వెంకటరావుపేటలో వివాహ మాడినట్టు నాటి భీమేశ్వరాలయం ఉన్నట్లు నిరూపితమైంది. బౌద్ధమతంలోనూ నాగదేవత అరాధన ఉంది. స్థూపాలను పెనవేసుకున్న నాగ సర్పాల చిత్రాలు ప్రధానంగా ధూళికట్ట స్థూపంపై ఐదుతలల నాగ ముచిలింద శిల్పాన్ని చూడవచ్చు. ఇక్ష్వాకు (క్రీ.శ.253, 277) రాజైన ఎహువల శాంతమూలుని సేనానియైన ఎలిశ్రీ ఏలేశ్వరం నిర్మించి, సర్వదేవాలయమనే శివాలయాన్ని నిర్మించాడు. ఆయన కాలంలో విజయపురిలో కార్తికేయ, పుష్పభద్ర స్వామి, నోడిగిరీశ్వర, దేవీ ఆలయాలు నిర్మితాలై నాయి. ఇక్ష్వాకుల కాలంలో మాతృ దేవతారాధన కూడా ఉండేది. నాగార్జున కొండలో హారీతి ఆలయం నిర్మించ బడింది. ఆలయంలో సప్తమాతృకల వద్ద గాజులను సమర్పించే వారని శాసనాధారం. వీరికాలంలో స్కంద గణపతి, యక్షుడు, హారీతి దేవత లను పూజించేవారు. అనంతర వాకాట రాజులలో అధికులు శైవులు. మొదటి రుద్ర సేనుడు మహా భైరవుని భక్తుడు కాగా, మొదటి పృధ్వీసేనుడు మహేశ్వర భక్తుడు. క్రీ.శ.358నుండి 569వరకు 210 ఏళ్ళు తెలంగాణను, ఉత్తరాంధ్రను పాలించిన విష్ణుకుండినులు నేటి మహబూబ్ నగర్ జిల్లాలోని అమ్రాబాద్ (అమల పురం), నల్గొండ జిల్లాలోని వలిగొండ మండలం లోని ఇంద్రపాల నగరం. కొంతకాలం బెజవాడను రాజధానిని చేసుకున్నారు. వీరు బ్రాహ్మణ మతావ లంబులు, శివభక్తులు. రెండవ మాధవవర్మ (క్రీ.శ.440-495) 100కుపైగా యుద్ధాలు చేసి, విజయాలు సాధించి, ఒక్కొక్క విజయానికి గుర్తుగా కీసర గుట్టపైన ఒక లింగ ప్రతిష్ఠ చేశాడు. విజయం సాధించిన చోటల్లా రామలింగేశ్వర ఆలయం కట్టించాడు. శ్రీశైలం మల్లికార్జునునికి చంద్రగుప్తుడు అనే రాజు బంధువైన చంద్రవతి ప్రతి ష్టించినదని చెపుతున్న గుప్త మహేశ్వర ఆలయ శిథిలాలు, నేటికీ శ్రీశైల ఉత్తర ద్వార క్షేత్రమైన ఉమా మహేశ్వరానికి ఉత్తరాన ప్రతాప రుద్ర కోటకింద వాయవ్య మూలన రోడుకు దక్షిణాన ఉన్నాయి. శ్రీశైల మల్లికార్జునుడు విష్ణుకుండినుల కాలంలోనే బహుళ ప్రచారం పొందాడు. గోవింద వర్మ అనేక దేవాలయాలు కట్టించాడు. 2వ మాధవ వర్మ అనేక రామ లింగేశ్వరాలయాలు కట్టించాడు. గుంటూరు జిల్లా లోని సత్తెనపల్లి తాలూకా వేల్పూరులో, ఈ ఊరులో, కీసరగుట్టలో రామలింగే శ్వరాలయాలు నేటికీ దర్శనీయ స్థలాలే. తూర్పు చాళుక్య 2వ విజయాదిత్యుడు 108 విజయాలకు గుర్తుగా 108 భీమేశ్వరాలయాలు నిర్మించాడు. జైన మతం విష్ణుకుండినుల కాలంలోనే దాదాపు కనుమరుగు కాగా, జైన ఆలయాలు శివాలయాలైనాయి. అలంపురం విష్ణుకుండినుల కన్నా ముందువారైన ఇక్ష్వాకుల నుంచే మనుగడలో ఉండేదని శాసనాధా రంగా ఉంది. వేములవాడ చాళుక్యులు, వేములవాడలో నిర్మించిన రాజరాజేశ్వరాలయం తెలంగాణ లోని ప్రముఖ శివాలయం. బద్దెగ (క్రీ.శ.850-895) వేములవాడలో బద్దిగేశ్వర (భీమేశ్వర) ఆలయాన్ని నిర్మించాడు. క్రీ.శ.7వ శతాబ్ది శాసనంలో శివమండల దీక్ష ప్రసక్తి ఉంది. శ్రీశైలం, అలంపురం, బెజ వాడ, పిఠాపురం నాటి శక్తి పూజా కేంద్రాలు. బసవేశ్వరుడు (క్రీ.1100-70) వీర శైవోద్యమాన్ని ప్రారంభించాడు. అనంతరం మల్లికార్జున పండితుడు శైవాన్ని ప్రచారం చేశాడు. చాళుక్య భీముడు ద్రాక్షారామంలో భీమేశ్వరాలయం నిర్మించాడు. భీమవరం, పాలకొల్లు, అమరావతి ఆలయాలు చాళుక్య నిర్మాణాలే. యుద్ధ మల్లుడు బెజవాడలో కుమారస్వామి, 2వ విక్రమాదిత్యుని భార్య మహాదేవి, పట్టడకల్ లో శైవాలయాన్ని నిర్మించారు. రాష్ట్రకూటుల కాలంలో ఎల్లోరా గుహలు మలుచ బడ్డాయి. కైలాసనాథ ఏక శిలాలయం మొదటి కృష్ణుని అద్భుత సృష్టి. కాలాముఖి, కాపాలిక తెగలు ప్రచారం లోకి వచ్చాయి. కాకతీయులు కాకతి మాతృదేవతారాధకులుగా అభిప్రాయాలున్నాయి. గ్రామదేవత యైన ఏకవీర ఆరాధన నాడు బహుళ ప్రచారంలో ఉంది. వీరికాలంలో జైన బౌద్ధ, వీరశైవుల మధ్య ఘర్షణలు తారాస్థాయికి చేరాయి. ఇందుకు భిన్నంగానే తిక్కన హరిహర తత్వాన్ని బోధించాడు. కాళేశ్వరంలో శివలింగ ప్రతిష్ఠ చేసింది 2వ ప్రోలరాజు గురువైన రామేశ్వర పండితుడు. కాకతీయ పరిపాలనలో ధర్మపురి, అనుమకొండ, ఐనవోలు, పానగల్లు, నందికంది, శనిగరం, పుష్పగిరి, అమరావతి, సామర్లకోట, భీమ వరం, పాలకొల్లు, ద్రాక్షారామం గొప్ప శైవక్షేత్రాలు. ఏకామ్రనాథుని ప్రతాపరుద్ర చరిత్రలో కాకతీయుల కాలంలో 5500 శైవాలయాలు, 1300 వైష్ణవాల యాలు, 2400 మల్లారదేవుని గుళ్ళ...భైరవ, దుర్గ గణపతి దేవుళ్ళవి కలిపి 4400 గుడులు ఉండేవని స్పష్టమవు తున్నది. వెలమరాజుల కాలంలో కాళిక, దుర్గ, చండి, భద్రకాళి, మహిశాసుర మర్ధిని, కట్టమైసమ్మ, ముత్యాలమ్మ, మారెమ్మ, ఏకవీర దేవతల ఆరాధన ఉన్నట్లు తెలుస్తున్నది.

# ఉండవల్లిలో 'ఇల్లే వేదిక'..

- మొదటి పేజి తరువాయి
ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నేతలతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ స్పందిస్తూ... అందరూ కలిసి ఒకేచోట భోజనం చేస్తూ, మాట్లాడుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకొచ్చిన వివిధ సమస్యలపై ఒక నివేదికను వారికి అందించినట్లు వివరించారు. వారు ఇచ్చిన విజ్ఞప్తులలో ఎన్ని పరిష్కరించబడ్డాయి, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో ఆ నివేదికలో స్పష్టంగా పేర్కొన్నట్లు చెప్పారు. ఈ ఆత్మీయ సమావేశానికి వచ్చిన మహిళలకు మంగళగిరి చేనేత చీరలను కానుకగా అందజేసినట్లు లోకేశ్ తెలిపారు.
గత కొన్ని రోజులుగా మంత్రి లోకేశ్ కూటమిలోని ప్రజాప్రతినిధులతో ఇలాంటి సుహృద్భావ సమావేశాలు నిర్వహిస్తుండటం ద్వారా పార్టీ శ్రేణులతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటున్నారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## ఏపీ లిక్కర్ స్కామ్ లో మరో కేసు నమోదు చేసిన సీఐడీ

- మొదటి పేజి తరువాయి
సీఐడీ అధికారులు మరో కేసు నమోదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీఎస్బీసీఎల డిపోల నుంచి ప్రభుత్వ మద్యం దుకాణాలకు సరఫరా చేసే రవాణా టెండర్లలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై తాజా కేసు నమోదయింది. ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లేలా వ్యవహరించారని కేసు నమోదు చేశారు. రవాణా టెండర్లలో రూ. 200 కోట్ల నుంచి రూ. 400 కోట్ల వరకు అక్రమాలను పాల్పడినట్టు సమాచారం. ఈ కేసు విచారణ బాధ్యతలను సిట్ చీఫ్ ఎస్పీ రాజశేఖర్ బాబుకు అప్పగించారు.
మరోవైపు, లిక్కర్ స్కామ్ లో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న రాజ్ కేసిరెడ్డి బెయిల్ పిటిషన్ ను ఇటీవల సుప్రీంకోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఈ కుంభకోణంలో రాజకీయ నాయకులు, అధికారుల ప్రమేయంపై కూడా సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ స్కామ్ లో రూ. 3,500 కోట్లకు పైగా అక్రమ లావాదేవీలు జరిగినట్టు సిట్ అధికారులు అంచనా వేశారు. ఈ కేసును ఈడీ కూడా దర్యాప్తు చేస్తోంది. పలువురు వ్యక్తులకు ఇప్పటికే నోటీసులు జారీ అయ్యాయి. ఈ కేసులో ఇప్పటి వరకు 12 మందిని అరెస్ట్ చేశారు. మరో 9 మంది విదేశాల్లో తలదాచుకున్నట్టు సిట్ అధికారులు తెలిపారు.

## ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు...
# అంతకుమించి బడ్జెట్‌లో ఏముంది?

- మొదటి పేజి తరువాయి
బడ్జెట్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఇది అంకెల గారడీతో కూడిన పసలేని బడ్జెట్ అని, ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ పేర్లను పదిసార్లు ప్రస్తావించడం తప్ప ప్రజలకు మేలు చేసే అంశాలు ఏవీ లేవని ఆయన దుయ్యబట్టారు. ఈ బడ్జెట్ ప్రజల్లో ఉన్న కొద్దిపాటి ధైర్యాన్ని, స్థైర్యాన్ని కూడా దెబ్బతీసిందని, ఇది మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. బడ్జెట్‌పై జరిగిన చర్చలో బొత్స మాట్లాడుతూ, ప్రతి రంగంలోనూ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని ఆరోపించారు.
మహిళా సాధికారతపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని బొత్స తీవ్రంగా తప్పుపట్టారు. ప్రతి ఇంట్లో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. "గతంలో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసి, వారిలో పారిశ్రామిక స్ఫూర్తిని నింపడానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీ పథకాన్ని తెచ్చారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సున్నా వడ్డీని అమలు చేశాయి. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే సున్నా వడ్డీ డబ్బులు జమ అయ్యేవి. కానీ ఈ ప్రభుత్వం వచ్చి 19 నెలలైనా ఆ సున్నా వడ్డీ పథకం ఏమైందో తెలియదు. బడ్జెట్‌లో దానికి కేటాయింపులు లేవు. ఎలాంటి ఆర్థిక చేయూత లేకుండా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎలా మారుస్తారో చంద్రబాబు చెప్పాలి. ఇది మహిళలను మోసం చేయడం కాదా?" అని బొత్స ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.
గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పథకం (చీ=జు+రా) నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం కోత పెట్టిందని బొత్స ఆరోపించారు. "గతంలో ఉపాధి హామీ పథకం కింద 100 శాతం నిధులను కేంద్రమే భరించేది. ఇప్పుడు కేంద్రం నిబంధనలు మార్చి మెటీరియల్, లేబర్ కాంపోనెంట్లలో 40 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పింది. గత ప్రభుత్వాల హయాంలో ఏటా సగటున రూ. 5,000 కోట్లు ఈ పథకం కింద ఖర్చు చేసేవారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రం కనీసం రూ. 2,000 కోట్లు కేటాయించాలి. కానీ బడ్జెట్‌లో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే చూపించారు. మిగిలిన బ్యాలెన్స్ సంగతేంటి? అంటే ఈ పథకాన్ని కూడా నీరుగార్చబోతున్నారా?" అని ఆయన నిలదీశారు.
రాష్ట్ర అప్పుల విషయంలోనూ ప్రభుత్వం వాస్తవాలను వక్రీకరిస్తోందని బొత్స ఆరోపించారు. రాష్ట్ర విభజన నుంచి వారసత్వంగా రూ. 9.46 లక్షల కోట్ల అప్పులు వచ్చాయని చెప్పడం సత్యదూరమని అన్నారు. "మా ఐదేళ్ల పాలనలో కార్పొరేషన్లతో కలిపి మేం చేసిన అప్పు కేవలం రూ. 3 లక్షల కోట్లు మాత్రమే. అంతకుముందున్న టీడీపీ ప్రభుత్వం రూ. 2.30 లక్షల కోట్ల అప్పు చేసింది. వాస్తవాలు ఇలా ఉంటే, అప్పుల భారాన్ని మాపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు" అని బొత్స వివరించారు. ఈ బడ్జెట్‌లో కేవలం ప్రగల్భాలు తప్ప, నిర్దిష్ట కేటాయింపులు, ప్రజలకు భరోసా ఇచ్చే అంశాలు ఏవీ లేవని విమర్శించారు.

## మున్సిపల్ పోరులో
# 'హస్తం' జోరు

- మొదటి పేజి తరువాయి
స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రశంసనీయమైన విజయాన్ని అందించిన అంకితభావం కలిగిన క్షేత్రస్థాయి కార్యకర్తలకు నా కృతజ్ఞతలు. పీపుల్స్ తెలంగాణ నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా కాంగ్రెస్ పయనిస్తుందని స్పష్టం చేశారు.

**ప్రజల నమ్మకానికి నిదర్శనం: మల్లికార్జున ఖర్గే**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ప్రజల నమ్మకానికి నిదర్శనం అని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. పార్టీ గెలుపు కోసం క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృ ద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలు నమ్మకం ఉంచారని, ఆ నమ్మకమే ఈ ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించిందని ఖర్గే పేర్కొన్నారు.

## నరవణే పుస్తకం ఎఫెక్ట్... కీలక నిర్ణయం దిశగా కేంద్రం

- మొదటి పేజి తరువాయి
నిర్ణయం తీసుకునే దిశగా ఆలోచన చేస్తోంది. మిలిటరీ అధికారులు, అత్యున్నత పదవుల్లోని వ్యక్తులకు సంబంధించిన పుస్తకాల విషయంలో కేంద్రం కొత్త నిబంధనలు తీసుకురావాలని భావిస్తోంది.ప్రస్తుతం పనిచేస్తున్న, పదవీ విరమణ చేసిన సాయుధ దళాల సిబ్బంది పుస్తకాలు రాయడానికి, ప్రచురించడానికి 20 సంవత్సరాల 'కూలింగ్ ఆఫ్ పీరియడ్' మార్గదర్శకాలను ప్రవేశపెట్టడాన్ని కేంద్రం పరిశీలిస్తోందని తెలుస్తోంది. ఆయా అధికారులు పదవుల నుంచి రిటైర్ అయిన తర్వాత ఇరవై సంవత్సరాల వరకు వారి పుస్తకాలు పబ్లిష్ కాకుండా తప్పనిసరిగా ఈ నిబంధనను అమలు చేయాలని కేంద్రం భావిస్తోందని తెలుస్తోంది.
ఇటీవల జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ విషయం చర్చించారని ఆంగ్ల మీడియాలో వార్తలు వచ్చాయి. సీనియర్ సైనిక అధికారులతో సహా ఉన్నత పదవులు నిర్వహించిన వారు సున్నితమైన అంశాలపై పుస్తకాలు రాయడానికి తప్పనిసరి కూలింగ్ ఆఫ్ పీరియడ్ నిబంధనను తీసుకురావాలని ఎక్కువ మంది మంత్రులు సమర్థించారని తెలుస్తోంది. అయితే ఇది కేబినెట్ అధికారిక అజెండాలో భాగం కాలేదని, సాధారణ చర్చగా సాగిందని పేర్కొన్నారు.

## ఇమ్రాన్ ఖాన్ కంటిచూపు కోల్పోయే ప్రమాదం...

- మొదటి పేజి తరువాయి
సుప్రీంకోర్టుకు సమర్పించిన అమికస్ క్యూరీ (కోర్టుకు సహాయకుడు) నివేదిక ఈ షాకింగ్ విషయాలను బయటపెట్టింది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇమ్రాన్ ఆరోగ్యం క్షీణించిందని పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ పత్రిక 'ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్' తన సంపాదకీయంలో తీవ్రంగా విమర్శించింది.కోర్టు నియమించిన అమికస్ క్యూరీ సల్మాన్ సఫ్దార్, ప్రధాన న్యాయమూర్తి యహ్యా అఫ్రిది నేతృత్వంలోని ధర్మాసనానికి తన నివేదికను సమర్పించారు. గతేడాది అక్టోబర్ 2025 వరకు 6/6గా ఉన్న ఇమ్రాన్ కుడి కంటిచూపు, సరైన వైద్యం అందకపోవడం వల్ల ఇప్పుడు 15 శాతం కంటే తక్కువకు పడిపోయిందని నివేదికలో స్పష్టం చేశారు. కంటి వైద్యుడిని సంప్రదించేందుకు అనుమతించాలని పలుమార్లు కోరినా జైలు సూపరింటెండెంట్ పట్టించుకోలేదని పేర్కొన్నారు.
ఈ నివేదికతో పాకిస్థాన్ ప్రభుత్వం ఇరకాటంలో పడింది. దీనిపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు, ఇమ్రాన్‌కు వ్యక్తిగత వైద్యులతో చికిత్స అందించాలని, విదేశాల్లో ఉన్న తన కుమారులతో ఫోన్‌లో మాట్లాడేందుకు అనుమతించాలని ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 16వ తేదీలోగా తమ
ఆదేశాలను అమలు చేసి నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. రాజకీయ ఖైదీ పట్ల ప్రభుత్వ తీరును 'క్రిమినల్ నిర్లక్ష్యం'గా అభివర్ణించిన ట్రిబ్యూన్ పత్రిక, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.ఇదిలా ఉండగా, వైద్య కారణాల దృష్ట్యా తోషాఖానా-×× కేసులో తనకు విధించిన శిక్షను నిలిపివేసి, బెయిల్‌పై విడుదల చేయాలని కోరుతూ ఇమ్రాన్ ఖాన్ శనివారం ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కుడి కంటిలో రక్తం గడ్డకట్టడం వల్ల చూపు తీవ్రంగా దెబ్బతిన్నట్లు వైద్యులు నిర్ధారించారని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

## అప్పు ఎంత ఉందో చెప్పలేదు:
# బడ్జెట్ పై బుగ్గన విమర్శలు

- మొదటి పేజి తరువాయి
విమర్శించారు. అసెంబ్లీలో అబద్ధాలు చెప్పడం పెద్ద నేరమని అన్నారు. ఈ బడ్జెట్ లో కొత్తదనం ఏమీ లేదని... గత బడ్జెట్ బుక్ ను మళ్లీ చదివినట్టే ఉందని చెప్పారు. రాష్ట్ర అప్పు ఎంత ఉందో చెప్పలేదని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో 9 శాతం వృద్ధి సాధించామని బుగ్గన చెప్పారు. లక్ష 35 వేల మంది యువతకు ఉపాధి కల్పించామని తెలిపారు. మొత్తం 10,032 విలేజ్ క్లినిక్ లను ఏర్పాటు చేశామని చెప్పారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రూ. 3,700 కోట్లు ఖర్చు పెట్టామని తెలిపారు. 10,775 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు.

## ఫార్ములా ఈ కార్ రేస్‌లో
# కీలక పరిణామం..

- మొదటి పేజి తరువాయి
ఈ కేసులో రాజకీయ, అధికారులపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి రావడంతో ఏసీబీ ఛార్జ్‌షీట్‌కు దాఖలు చేసేందుకు సిద్ధమైంది.
రేసు'లో హెచ్ఎమ్‌డీఏ భాగస్వామి కాకపోయినా, దాని ఖాతా నుంచి రూ.54.88 కోట్లు చెల్లించారు. ఆర్థికపరమైన అనుమతులు లేకుండానే కేటీఆర్ ఇందుకు ఒత్తిడి తెచ్చారని ఏసీబీ నివేదికలో వెల్లడించింది. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా నిబంధనలను తుంగలో తొక్కి విదేశీ కంపెనీలకు ఫండ్స్ మంజూరు చేయడం మరో అభియోగం. నిబంధనలు పాటించకుండా పెద్ద మొత్తంలో నిధులు బదిలీ చేయడంతో హెచ్ఎండీఏ ఆదాయ పన్ను శాఖకు రూ.8 కోట్లకు పైగా జరిమానా చెల్లించాల్సి వచ్చింది. ఫార్ములా -ఈ కార్ రేసుకు సంబంధించి మూడేళ్లలో 600 కోట్ల రూపాయలు చెల్లించేలా ఒప్పందాలు జరిగినట్టు దర్యాప్తు సంస్థలు తేల్చాయి.

## బంగ్లాదేశ్ ప్రయోజనాలకే
# తొలి ప్రాధాన్యం

- మొదటి పేజి తరువాయి
సార్వత్రిక ఎన్నికల్లో విజ యం సాధించిన అనంతరం ఆయన తొలి ప్రసంగం చేశారు. తమ విజయం బంగ్లాదేశ్ ప్రజలకే చెందుతుందని అన్నారు. ఇప్పుడు మనమంతా స్వేచ్ఛను పొందామని, హక్కులకు అసలైన అర్థాన్ని తిరిగి సంపాదించుకున్నామని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం కోసం పోరాడిన వారందరికీ ఈ విజయన్ని అంకితమిస్తున్నామని అన్నారు. బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలే దేశ విదేశాంగ విధానాన్ని నిర్ణయిస్తాయని అన్నారు. కాగా, భారత్, చైనా వంటి దేశాలతో సంబంధాలలో సమతుల్యత పాటిస్తామని తారిఖ్ రెహ్మాన్ గతంలో అన్నారు. రెండు దేశాల నిర్ణయాలు, ప్రయోజనాలపై ఆధారపడి భారత్‌తో తమ సంబంధాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

## ఏపీ బడ్జెట్‌పై మాజీ ఆర్థిక మంత్రి యనమల ఏమన్నారంటే...!

- మొదటి పేజి తరువాయి
చేసిన కేటాయింపులతో ప్రజా ఆకాంక్షలు నెరవేరతాయని ఆశిస్తున్నాం. ముఖ్యంగా రుణాలను నియంత్రించేలా ఈ బడ్జెట్ ఉంది. రుణాల రీ-షెడ్యూల్, వడ్డీ తగ్గించడం వంటి చర్యల ద్వారా ఆర్థిక శాఖ రాష్ట్రాన్ని అప్పుల నుంచి బయటపడేస్తుందన్న నమ్మకం ఉంది" అని తెలిపారు. పరిశ్రమలు, పెట్టుబడులు, అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వడం మంచి పరిణామమని యనమల హర్షం వ్యక్తం చేశారు. అదే సమయంలో, సామాజిక న్యాయం దిశగా బడ్జెట్‌ను తీర్చిదిద్దడం అభినందనీయమని ఆయన వ్యాఖ్యానించారు. మొత్తం మీద ఈ బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## దామోదరం సంజీవయ్యకు
# జగన్ నివాళి

### దామోదరం సంజీవయ్య జయంతి
### దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ జగన్ కితాబు
### పేదల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని ప్రశంస



దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి నేడు. ఈ సందర్భంగా ఆయనకు వైసీపీ అధినేత జగన్ నివాళులు అర్పించారు. ఎక్స్ వేదికగా జగన్ స్పందిస్తూ... అణగారిన వర్గాల ఆశలకు ప్రతీకగా నిలిచిన నాయకుడు, దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారు అని కొనియాడారు. పేదల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని కితాబునిచ్చారు. ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ ఆయన జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు.

## పుల్వామా దాడిలో అమరులైన వీర జవానులకు నివాళులు



**అల్లవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో అల్లవరంలో పుల్వామా దాడిలో అమరులైన వీర జవానులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.ఇలాంటి ఉగ్రవాద చర్యల పై కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని భారత్ లో ఉగ్రవాదులు దాడులు చేయాలంటేనే వెన్నులో వణుకు పుట్టేలా శిక్షలు ఉండాలని, ఈ దుశ్చర్యకు నిరసనగా కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కట్టా నారాయణమూర్తి కంకిపాటి వీరబాబు మాకిరెడ్డి సత్తిబాబు అల్లుఅర్జున్ కొమ్ముల రామచంద్ర రావు కంకిపాటి సుబ్బారావు యాటి గోపాలం కాంద్రేగుల వెంకటేశ్వరరావు కుడిపూడి నాగేశ్వరరావు వంగానాయుడు కంకిపాటి శాంతి మరియు తదితరులు పాల్గొన్నారు

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

## పంచారామ క్షేత్రాల జాబితా & ప్రత్యేకతలు

1 ద్రాక్షారామం తూర్పు గోదావరి జిల్లా

లింగం పేరు: భీమేశ్వర లింగం

ప్రత్యేకత:

సుమారు 60 అడుగుల ఎత్తు కలిగిన విశాలమైన శివలింగం

లింగం సగం నలుపు సగం తెలుపు రంగుల్లో దర్శనమిస్తుంది

పై అంతస్తు నుంచే అభిషేకాలు, పూజలు జరుగుతాయి

పంచారామాలలో ఇది మొదటి క్షేత్రంగా భావించబడుతుంది

2 సామల్‌కోట కాకినాడ జిల్లా

1 లింగం పేరు: కుమారారామం / కుమార భీమేశ్వర లింగం











# పంచారామ క్షేత్రాలు ఆంధ్రప్రదేశ్ గర్వించదగిన ఐదు మహా శైవ పుణ్యక్షేత్రాలు




హిందూ ధర్మంలో శివారాధనకు అత్యంత ప్రాధాన్యత కలిగిన క్షేత్రాలలో పంచారామాలు విశేష స్థానం కలిగి ఉన్నాయి.

తారకాసురుని సంహారానంతరం అతని శరీరంలో నుంచి వెలువడిన శివలింగ భాగాలు ఐదు చోట్ల పతనమయ్యాయని పురాణ కథనం. ఆ ప్రదేశాలే నేడు పంచారామ క్షేత్రాలుగా ప్రసిద్ధి చెందాయి.ఈ ఐదు క్షేత్రాలలో శివుడు ఐదు భిన్న రూపాలలో వెలసి, భక్తులకు అఖండ కృపను ప్రసాదిస్తున్నాడు. ఇవి తెలుగువారికి అత్యంత పవిత్రమైన శైవ క్షేత్రాలు.

ప్రత్యేకత:

ఇక్కడ స్వామికి పాలతో అభిషేకం చేయడం విశేషం

క్షీరసాగర మథనానికి సంబంధించిన దైవకథలు ఈ క్షేత్రానికి అనుసంధానమై ఉన్నాయి

ఆరోగ్యం, శాంతి కోసం భక్తులు విశేషంగా ప్రార్థిస్తారు

5 భీమవరం పశ్చిమ గోదావరి జిల్లా

1 లింగం పేరు: సోమేశ్వర లింగం

ప్రత్యేకత:

చంద్రుడు (సోముడు) తన శాప నివారణ కోసం ఇక్కడ శివుడిని పూజించినట్లు పురాణ గాథ

ఓందుకే స్వామిని సోమేశ్వరుడుగా పిలుస్తారు

మానసిక శాంతి, దుఃఖ నివారణకు ప్రసిద్ధ క్షేత్రం

: పంచారామాల దర్శన ఫలితం :

పంచారామ క్షేత్రాల దర్శనం చేయడం ద్వారా

పాప విమోచనం

శివ కృప

కుటుంబ శాంతి

ఆయురారోగ్య ఐశ్వర్యాలు

ప్రాప్తిస్తాయని శాస్త్ర వచనం.

సేకరణ

డి.వి.ఆర్.జి.వి.రత్నం- స్టాఫ్ రిపోర్టర్

**ప్రత్యేకత:**

పంచారామాలలో అత్యంత భారీ శివలింగాలలో ఒకటి

స్వామిని కుమార భీమేశ్వరుడు అని పిలుస్తారు

కుమారస్వామి ఆశీస్సులతో ఈ క్షేత్రానికి విశేష మహిమ ఉందని నమ్మకం

3 అమరావతి పల్నాడు జిల్లా

1 లింగం పేరు: అమరేశ్వర లింగం

**ప్రత్యేకత:**

దీనిని అమరలింగం అని కూడా అంటారు

ఈ లింగం రోజురోజుకూ పెరుగుతుందని భక్తుల విశ్వాసం

దేవతలందరూ ఇక్కడ శివుణ్ణి పూజించారని పురాణ కథనం

4 పాలకొల్లు పశ్చిమ గోదావరి జిల్లా

1 లింగం పేరు: క్షీరారామం / క్షీరేశ్వర లింగం

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## కాకినాడ జిల్లాలో రాత్రి దొంగతనాలకు తెరదించిన పోలీసులు



**కాకినాడ, పెన్ పవర్ ప్రతినిధి, ఫిబ్రవరి 14:**

కాకినాడ జిల్లా కాజులూరు, కరప, కాకినాడ రూరల్ మరియు తొండంగి మండలాల్లో గత రెండు సంవత్సరాలుగా రాత్రిపూట ఇళ్లలో దొంగతనాలు,మోటార్ సైకిల్ దొంగతనాలు,చైన్ స్నాచింగ్ ఘటనలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను సర్పవరం రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి సుమారు రూ.15 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. వివరాలను కాకినాడ రూరల్ సీఐ డి.ఎస్. చైతన్య కృష్ణ శనివారం మీడియాకు వెల్లడించారు.జిల్లా ఎస్పీ బింధుమాధవ్ ఆదేశాల మేరకు, కాకినాడ ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనిష్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసినిందితుల కోసం గాలింపు చర్యలుచేపట్టినట్లు తెలిపారు.గత కొంతకాలంగాగొల్లపాలెం,కరప,తిమ్మాపురం, తొండంగి పోలీస్ స్టేషన్ల పరిధిలో నేరాలకు పాల్పడుతూ పట్టు బడకుండా తిరుగుతున్నఏ--1 పిల్లి సింహాచలం అలియాస్ పెద్దనాని (27),ఏ--2 ద్రాక్షారపు ఉమాశంకర్ అలియాస్ సిరి (21),ఏ--3 దార నాని (22)లను ఈ నెల 13న గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్ కుమార్‌కు అందిన సమాచారంతో కాజులూరు మండలంలోనిశలపాక రోడ్డులో రైస్ మిల్లువద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు.మొత్తం 11 కేసులు వెలుగులోకినిందితులు రెండు ఇళ్ల దొంగతనాలు, ఒక కారు దొంగతనం, ఏడు మోటార్ సైకిల్ దొంగతనాలు, ఒక చైన్ స్నాచింగ్ ఘటనకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.స్వాధీనం చేసిన సొత్తు:ఒక హోండా వెన్యూ కారు,7 మోటార్ సైకిళ్లు,ఒక డెల్ ల్యాప్‌టాప్,186 గ్రాముల వెండి వస్తువులు,3 మొబైల్ ఫోన్లు

మొత్తం సుమారు రూ.15 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.ఏ--1 పిల్లి సింహాచలం గతంలో 49 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, ఏ--2 ఉమాశంకర్‌పై రెండు, ఏ--3 దార నాని పై మూడు కేసులు నమోదయ్యాయని వెల్లడించారు.గొల్లపాలెం,కరప,తిమ్మాపురం పోలీస్ స్టేషన్లలో పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.చోరీ సొత్తు రికవరీలో ప్రతిభ కనబరిచిన సీఐ చైతన్య కృష్ణ, ఎస్ఐలు తోట సునీత, ఎం.మోహన్ కుమార్ తదితరసిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.అనంతరం నిందితులను కాకినాడ థర్డ్ ఏజెఎఫ్‌సీఎం కోర్టులో హాజరు పరచనున్నట్లు పోలీసులు తెలిపారు.



- ముగ్గురు అరెస్ట్ -- రూ.15 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం
- మొత్తం 11కేసులు-వెలుగులోకి నిందితులు
- గోల్డ్ దొంగతనాలు పెరిగాయి... మహిళలు అప్రమత్తంగా ఉండాలి
- తాళాలు వేసిన ఇల్లే వాళ్ల ప్రధాన టార్గెట్
- కాకినాడ రూరల్ సీఐ చైతన్య కృష్ణ

## ఆదిత్య యూనివర్సిటీ ఐటీ ఓ డేటా సైన్స్ విద్యార్థుల పరిశ్రమ సందర్శనం




**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 14:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిశ్రమ పరిచయం కల్పించేందుకు విశాఖపట్నంలోని మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థకు పరిశ్రమా సందర్శన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా విద్యార్థులు సాఫ్ట్‌వేర్ అభివృద్ధి ప్రక్రియలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలు, రియల్‌టైమ్ ప్రాజెక్టుల అమలు విధానం, కార్పొరేట్ పని సంస్కృతి వంటి అంశాలపై ప్రాయోగిక అవగాహన పొందారు. సంస్థ నిపుణులతో జరిగిన ఇంటరాక్టివ్ సెషన్లు విద్యార్థుల్లో పరిశ్రమ అవసరాలపై స్పష్టతను పెంచి, విద్యా జ్ఞానం మరియు పరిశ్రమ అనుభవం మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాయి.

విద్యార్థులకు ఆత్మీయ ఆతిథ్యం అందించి, తమ అనుభవాలను పంచుకున్న మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధులకు విభాగం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదిత్య యూనివర్సిటీ లో మెగా వైద్య శిబిరం




**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 14:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో, మెడికోవర్ హాస్పిటల్స్, కాకినాడ వారి సహకారంతో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ప్రో చాన్సలర్ డా. ఎం. శ్రీనివాసరెడ్డి, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం. బి. శ్రీనివాస్, ప్రో వైస్ చాన్సలర్ డా. ఎ. రమేష్ మరియు డీన్ డా. డి. కిశోర్ లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాలు తరచుగా నిర్వహించడం ద్వారా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

ఈ వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్ నిపుణుడు డా. సుధర్శన్ రెడ్డి పల్లే, పీరియోడొంటిక్స్ ఓ ఇంప్లాంటాలజీ నిపుణుడు డా. చైతన్య అనేమ్ (జశ్రీశీజవ ణవత్ఖుశ్రీ), సీనియర్ కన్సల్టెంట్ ఆప్టోమెట్రిస్ట్ పినిపే రాహుల్ బుద్దా, సీనియర్ కన్సల్టెంట్ ఆప్టోమెట్రిస్ట్ ఓ కాంటాక్ట్ లెన్స్ స్పెషలిస్ట్ తిరుమలసెట్టి అరుణ తదితరులు వైద్య సేవలు అందించారు. అదనంగా, రే ఒప్టిక్స్ మరియు క్లోవ్ డెంటల్ సంస్థల సహకారంతో కంటి మరియు దంత వైద్య పరీక్షలు నిర్వహించబడినవి.

శిబిరంలో మొత్తం 283 కంటి పరీక్షలు, 58 ఈసీజీ పరీక్షలు, 185 దంత మరియు ఆర్థోపెడిక్ పరీక్షలు నిర్వహించబడినవి. అలాగే సిబ్బంది సభ్యులందరికీ రక్తపోటు మరియు రక్తంలో చక్కెర పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ముఖ్యంగా, అవసరమైన వారికి కంటి కళ్లజోడు ఫ్రేములు ఉచితంగా అందించబడినవి, ఇది సిబ్బందికి ఎంతో ప్రయోజనకరంగా నిలిచింది.

ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. ఐ.వి. వీరాంజనేయులు, డా. బి. రాంబాబు, ఎల్. పరినయ శ్రీ, ఎం. రఘునాథ్ మరియు చి. రాంప్రసాద్ సమన్వయం చేయగా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- కళ్యాణం జరిపించిన జాస్తి వసంత్ దంపతులు





**గండేపల్లి పెన్ పవర్, ఫిబ్రవరి 13 :**గండేపల్లి మండలం మురారి గ్రామంలో ఉప సర్పంచ్ జాస్తి వసంతం మరియు దేవదయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరిగింది ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మరియు జిల్లా టిడిపి పార్లమెంటరీ కార్యదర్శి కోర్పు సాయి తేజ విచ్చేసి కళ్యాణ మహోత్సవానికి తిలకించారు వివరాల్లోకి వెళితే శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఉదయం దేవాలయం వద్ద పసుపు రాసి రాట వెయ్యడం మొదలుకొని శివపార్వతుల ఉత్సవ విగ్రహా మూర్తులను డోలు సన్నాయిలతో బాణసంచాతో వీధి వీధిన తిరుగుతూ నగర సంకీర్తన చేసి తదనంతరం సాయంత్రం శివాలయం వద్ద ఉప సర్పంచ్ జాస్తి వసంత్ లక్ష్మీ దుర్గ దంపతులిద్దరూ పీటలు మీద కూర్చొని కళ్యాణ మహోత్సవం జరిపించారు కనుల వైకుంఠంగా జరుగుతున్న కళ్యాణ మహోత్సవాన్ని చూడడానికి గండేపల్లి మండలం టిడిపి నాయకులు కందుల చిట్టిబాబు అడబాల ఆంజనేయులు దొమ్మ శ్రీను గొల్లవిల్లి అన్నవరం దాసరి సత్తిబాబు ధన ప్రసాదు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య- ఆర్డిఓ కే మాధవి



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్,ఫిబ్రవరి 14:**భారత ప్రజాస్వామ్య చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అని ఆర్డిఓ కే మాధవి పేర్కొన్నారు. శనివారం స్థానిక రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య 105వ జన్మదిన వేడుకలను అధికారికంగా నిర్వహిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక అణిచివేతకు గురైన తరగతుల నుండి వచ్చిన వ్యక్తులు అనేక కష్టాలను అధిగమించి ఉన్నత వ్యక్తిత్వంతో సమాజమే గౌరవించే స్థితికి ఎదిగినవారిలో దామోదరం సంజీవయ్య ముందు వరుసలో ఉన్నారన్నారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమం త్రిగా, కేంద్రమంత్రిగా, ఏఐసీసీ జాతీయ ఉపాధ్యక్షులుగా, సేవా స్తంబ్ వ్యవస్థాపకులుగా అనేక రకాల సేవలను సమాజానికి అందించారన్నారు. ప్రస్తుత సమాజంలో వారి జయంతులు నిర్వహించడం అంటే దండవేయడం, దండం పెట్టడం, సూక్తులు వల్లించడంతో సరిపోతోందని, ఏ నీతివంతమైన, అసమానతలు లేని, సమస్యలు లేని సమాజాన్ని వారు కోరుకు న్నారో ఆ వైపుగా కృషి చేయాలన్నారు. సంజీవయ్య స్ఫూర్తితో సమర్థ వంతంగా పని చేసేలా. అడుగులు వేయాలన్నారు. దేశవ్యాప్తంగా కీర్తించబడుతున్న సంజీవయ్య పుట్టిన గ్రామం నేటికీ సమస్యలకు నిలయంగానే ఉందన్నారు. సంజీవయ్య విద్యార్థిగా ఉన్న రోజుల్లో రాజకీయాలపై, స్వాత్రం త్ర్యోద్యమంపై ఏ మాత్రం ఆసక్తి చూపలేదన్నారు. కానీ లా అప్రెంటీస్ చేస్తున్న సమయంలో వివిధ రాజకీయ నాయకుల పరిచయం, సాంగత్యం వలన రాజకీయాల్లో ప్రవేశించాలనే ఆసక్తి ఆయనకు కలిగిందన్నారు. సంజీవయ్య మంచి వక్త. తెలుగులో ఇంగ్లీషులో ధారాళంగా, మనోరంజ కంగా మాట్లాడేవారన్నారు

సంజీవయ్య సామాన్య కుటుంబంలో జన్మించి, అచంచల సంకల్పంతో ఉన్నత శిఖరాలను అధిరోహించిన ఆదర్శ నాయకుడన్నారు ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలం దిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం, పేదల సంక్షేమం వంటి విలువలను పరిరక్షించారన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.

ఆయన జీవితం మనకు ఒక స్ఫూర్తి. కృషి, నిబద్ధత, నైతికత ఉంటే ఎవరైనా ఉన్నత స్థానాలకు చేరు కోవచ్చని ఆయన నిరూపించారన్నారు. ప్రజాసేవను పరమావధిగా భావించిన ఆయన సిద్ధాంతాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం మార్గదర్శకాలుగా నిలుస్తాయన్నారు మనందరం ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వం మరియు సౌభ్రాతృత్వం పెంపొందిం చేందుకు కృషి చేయాలన్నారు.

ఆయన చూపిన మార్గంలో నడుస్తూ అభివృద్ధి, సంక్షేమం, పారదర్శకతతో కూడిన పరిపాలన అందించడానికి మనమందరం సంకల్పిం చాలన్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటలక్ష్మి, క్యాంపు క్లర్క దుర్గాప్రసాద్ టెక్నికల్ సూ పర్వైజర్ రమేష్ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా డిజిటల్ టీమ్ సమావేశంలో వర్రే శేషు..



**అమలాపురం/అంబాజీపేట, ఫిబ్రవరి 14:** హైదరాబాద్ లో శనివారం జరిగిన మెగా డిజిటల్ టీమ్ సమావేశానికి పార్లమెంటరీ మెగా డిజిటల్ టీమ్ అధ్యక్షుడు వర్రే శేషు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మెగాస్టార్ చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిశారు.

సమావేశంలో డిజిటల్ మీడియా కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం అందచేసారు. మెగా డిజిటల్ టీమ్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరంపై చిరంజీవి సూచనలు చేసినట్లు ఆయన సమాచారం అందచేసారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 14** : పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు 50 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 2,86,540/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.1,23,817/-, కేశ ఖండన ద్వారా రూ.4,640/-,తులాభారం ద్వారా రూ. 800 /- ,లడ్డు ప్రసాదం ద్వారా రూ.23,595/- మొత్తం రూ. 4,39,392/- ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, సుమారు 14 వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ మొయిళ్ళ సంధ్య, ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపట్నంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు



**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం, భూపాలపట్నం గ్రామంలో శ్రీ పర్వత వర్ధనీ సమేత పంచాయతన రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో వీరంరెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కనులరా తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు,భూపాలపట్నంగ్రామ సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబు మాట్లాడుతూ ఈ నెల 18 వరకు శ్రీ పర్వత వర్ధనీ సమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

?ప్రధాన ఘట్టమైన స్వామివారి దివ్య కళ్యాణం శుక్రవారం రాత్రి 9 గంటలకు శాస్త్రోక్తంగా నిర్వహించామన్నారు.

?ఉత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 15న మహాశివరాత్రి పర్వదినాన ఏలానది తీరంలో పవిత్ర స్నానాలు, ప్రత్యేక అభిషేకాలు కోలాటం ప్రదర్శనలు ఉంటాయన్నారు.

?భక్తుల వినోదం కోసం ఫిబ్రవరి 14, 17 తేదీల్లో డీజే (ణజీ) ప్రోగ్రామ్‌లు, ఫిబ్రవరి 16న 'ప్రాణ స్నేహితులు' సాంఘిక నాటకం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

?చివరి రోజు ఫిబ్రవరి 18న ఉదయం త్రిశూల స్నానం, రాత్రి పుష్పయాగంతో వీరంరెడ్డి సోదరులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందఅన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ ఇ ఇ ఇ విభాగంలో ముగిసిన వర్క్ షాప్



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 14**

ఆదిత్య యూనివర్సిటీ లో ఏ.పి.ఎస్.ఎస్.డి.సి మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ ఈఈఈ సంయుక్త ఆధ్వర్యంలో " పి.ఎల్.సి మరియు పి.సి.బి డిజైన్" పై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం

ఈ నెల 09 నుండి 14 వరకు విజయవంతంగా ముగిసినట్లు డిప్యూటీ ప్రో చాన్సలర్ డా ఎం శ్రీ నివాస రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏ.పి.ఎస్.ఎస్.డి.సి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జోసెఫ్, గ్లోసరీ సాఫ్ట్ టెక్ సంస్థ పర్యవేక్షణలో ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు మరియు ప్రోగ్రాంబుల్ లాజిక్ కంట్రోలర్ డిజైన్ పై ప్రయోగాత్మక అవగాహన పొందారు. శిక్షణ సమయంలో సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ కు సంబంధించిన వివిధ అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. విద్యార్థులు సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ రంగంలో తమ ప్రోగ్రామింగ్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, సాంకేతిక జ్ఞానంను సమర్థవంతంగా వినియోగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ శిక్షణ వల్ల విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం మరియు భద్రతపై అవగాహన పెరిగిందని విభాగాధిపతి డా. వి.శ్రీనివాసరావు తెలిపారు, శిక్షణ ముగిసిన అనంతరం విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని అధ్యాపకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా. ఎమ్. శ్రీనివాస్ రెడ్డి వైస్ ఛాన్సిలర్ డా. ఎం. బి. శ్రీనివాస్, ప్రో. వైస్ ఛాన్సిలర్ (అకాడెమిక్) డా. ఎస్. రమాశ్రీ, ప్రో .వైస్ చాన్సలర్ (ఇంజనీరింగ్ అండ్ సైన్స్) డా. ఎ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి సురేష్, మరియు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# గొల్లపాలెంలో 'మై టీడీపీ' యాప్ ప్లెక్సీ ఆవిష్కరణ

**కాజులూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో 'మై టీడీపీ' యాప్ ప్లెక్సీని శనివారం గొల్లపాలెం సొసైటీ అధ్యక్షుడు అంగర కృష్ణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్కా శ్రీను, గ్రామ వైస్ ప్రెసిడెంట్ వనమాడి శ్రీను, పలివెల రాజు, బూత్ ఇంచార్జ్ నల్లం నాగేశ్వరరావు, మాధవరపు శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# వాడపల్లి క్షేత్రంలో భక్తుల సందడి







## వెంకన్న ఆలయంలో శని త్రయోదశి ఉత్సవాలు

**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 14:**కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా శనివారం ఉదయం నుంచి భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. వేకువజామున స్వామివారి మేలుకొలుపు సేవ, ఐశ్వర్య లక్ష్మీ హోమం, అలంకార ఉత్సవం, సుప్రభాత సేవలను అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం మొదటి హారతితో భక్తులకు దర్శనం కల్పించడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.దూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి నిలువెత్తు దర్శనం చేసుకున్నారు. ఏడువారాల నోములు వేసుకున్న భక్తులు ఆలయ మాడవీధుల్లో "గోవిందా గోవిందా" నామస్మరణలతో ప్రదక్షిణలు చేయడంతో భక్తి వాతావరణం నెలకొంది. వసంత మండపంలో నిర్వహించిన అష్టోత్తర పూజ, నిత్య కళ్యాణం కార్యక్రమాల్లో కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్యచంద్రరావు తెలిపారు. తాగునీరు, దర్శన క్యూలు, పారిశుధ్యం, ప్రసాదాల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. నిత్య అన్నదాన ప్రసాదం నాణ్యతను పరిశీలించేందుకు ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు భక్తులతో కలిసి భోజనం చేసి ఏర్పాట్లను సమీక్షించారు.

శనివారం కావడంతో ఆలయ ఆడవీధులు భక్తులతో నిండిపోయాయి. అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఆత్రేయపురం ఎస్సై ఎస్. రాము ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి భక్తుల రాకపోకలను నియంత్రించారు. మొత్తం మీద శని త్రయోదశి సందర్భంగా వాడపల్లి క్షేత్రం భక్తి సంద్రమైంది





## వైభవంగా శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 14;** మండలంలోని చింతలూరులో వేంచేసియున్న శ్రీగోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. స్థానిక మెయిన్ రోడ్డు లోనున్న ఆలయంలో మండల విశ్వ బ్రాహ్మణుల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఈ కళ్యాణ మహోత్సవం జరిగింది. స్థానిక ఆలయ ప్రాంగణంలో ప్రముఖ వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య గ్రామానికి చెందిన పాలడుగు కన్నబాబు, లక్ష్మీ దంపతులు ఊరేగింపుగా వచ్చి పీటలపై కూర్చుని పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో తిలకించారు. ఈసందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి.



## కుష్టు వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి



సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్

**రామచంద్రపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**స్పర్శ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం సువార్తపేట లెప్రసీ కాలనీలో డీపీఎంఓ మాధవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మానికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం,జిల్లా కుష్టు నివారణ అధికారిణి డా.భరత లక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు కుష్టు వ్యాధి లక్షణాలు,నివారణ చర్యలు, నిర్మూలన లో సిబ్బంది చేస్తున్న సేవలపై వివరించారు.లెప్రసీ బాధితుల పట్ల వివక్ష చూపకుండా ప్రేమతో ఆదరించాలని పిలుపునిచ్చారు. కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.దాతల సహకారంతో దుప్పట్లు,చీరలు,పంచెలు, టవెల్లు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేయగా, ఆర్ ఐ ఎస్ డి టి కత్తిపూడి వారు ఎంసీఆర్ పాదరక్షలు అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఆరోగ్య సిబ్బంది, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల విద్యకు కోరమండల్ కృషి అభినందనీయం: కలెక్టర్ షణ్మోహన్








**కాకినాడ రూరల్, పెన్ పవర్,ఫిబ్రవరి 14,** కాకినాడ రూరల్ మండలం వాకలపూడి వద్ద ఉన్న కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్ ఎంపవర్మెంట్' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, పడాల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి సత్యప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలంలోని 7 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 120 మంది విద్యార్థులకు స్కాలర్షిప్‌లు, 60 మంది విద్యార్థినిలకు సైకిళ్లు కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.సభను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ,కోరమండల్ సంస్థ సమాజాభివృద్ధికి తోడ్పడుతున్న ఆదర్శ కార్పొరేట్ సంస్థగా నిలుస్తోందన్నారు. బాలికలు అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

కోరమండల్ కాకినాడ యూనిట్ హెడ్ కే. జగన్నాథం మాట్లాడుతూ,గత పది సంవత్సరాలుగా "కోరో విద్య"కార్యక్రమం ద్వారా బాలికల విద్యాభివృద్ధికి ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు.కోరమండల్ ఆసుపత్రి సందర్శనఇటీవల ప్రారంభమైన కోరమండల్ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి గైనకాలజీ,ఎన్ఐసియు, డెంటల్,ఆర్థోపెడిక్,ఎంఆర్ఐ,ఓపీ తదితర విభాగాలను పరిశీలించారు. కేవలం రూ.20కే నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినంద నీయమన్నారు.జీజీహెచ్‌కు రూ.8 లక్షల వైద్య పరికరాలు అందజేతకాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జీజీహెచ్)కు కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.8 లక్షల విలువైన వైద్య పరికరాలను కలెక్టర్ చేతుల మీదుగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారికి అందజేసింది.కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎం. జ్ఞాన సుందరం,హెచ్ఆర్ జీఎం పి. పద్మనాభం,సీఎంఓ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మై టీడీపీ యాప్ తో ప్రజలకు చేరువుగా ప్రభుత్వ పథకాలు.



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 14;**మై టీడీపీ యాప్ ద్వారా ప్రభుత్వ పాలన, అభివృద్ధి, సంక్షేమం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని పలువురు మండల టీడీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు మండల టీడీపీ అధ్యక్షుడు ఈదల సత్తిబాబు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ నాయకులు దీనికి సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పౌర సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు మై టిడిపి యాప్ ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి బూత్ కన్వీనర్ (లీడర్ టు కేడర్)వరకు ప్రతి సమాచారాన్ని సులువుగా తెలుసుకోవచ్చని క్యూఆర్ కోడ్ తో యాప్ ను ఇన్స్టాల్ చేసుకుని ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈదల నల్లబాబు, రామానుజుల శేషగిరిరావు, పాలూరి గోవిందరాజు, చీపురుపల్లి గణేష్, లంక వినయ్,బోడపాటి మారుతి, వైట్ల అభి చౌదరి,చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలికవసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి.

- జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతల నవీన్ కుమార్.
- గెద్దనాపల్లిలో కోటి 80 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం.



**కిర్లంపూడి,పెన్ పవర్,ఫిబ్రవరి 14:** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని జిల్లా టిడిపి అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు.కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మంజూరు చేసిన సుమారు కోటి 80 లక్షల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణానికి జ్యోతుల నవీన్ కుమార్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. గ్రామానికి విచ్చేసిన జ్యోతుల నవీన్ కుమార్ కు మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకటశివ, బీసెట్టి సూరిబాబు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు టిడిపి కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, కిర్లంపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంరెడ్డి కాశీబాబు, వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ, నీలం శ్రీను, అనుకూల శ్రీకాంత్, తూము కుమార్, చదరం చంటిబాబు, గుడాల రాంబాబు, కాళ్ల వెంకటేష్,గుడాల చిట్టిబాబు, పెతకంశెట్టి మల్లారావు, మండల అభివృద్ధి అధికారి బావిశెట్టి హరికృష్ణ, పంచాయతీరాజ్ డి ఈ,వై ఉమాశంకర్, జేఈ పి వి నారాయణ అధిక సంఖ్యలో మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి మరుసటి రోజు కార్యక్రమాలు రద్దు

**కాకినాడ పెన్ పవర్, ఫిబ్రవరి 14:**మహాశివరాత్రి పర్వదినం మరుసటి రోజైన 16వ తేదీ సోమవారం ఆప్షనల్ సెలవుదినంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, ఆ రోజున జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహించాల్సిన పీజీఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.ఈ విషయాన్ని సంబంధిత అర్జీదారులు గమనించాలని కలెక్టర్ సూచించారు.

# దోమల నివారణలో ప్రజల భాగస్వామ్యం కీలకం: కలెక్టర్ షణ్మోహన్





**కాకినాడ పెన్ పవర్, ఫిబ్రవరి 14:**సీజనల్ వ్యాధుల నివారణకు పారిశుధ్యం, దోమల నియంత్రణ చర్యల్లో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు.కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం శ్రీ దుర్గా విద్యుత్ నగర్ పార్కు వద్ద స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన దోమల నిర్మూలన ప్రత్యేక డ్రైవ్‌ను కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగర ప్రజలు తమ ఇళ్లలోని సెప్టిక్ ట్యాంకులు, డ్రైనేజీ వెంటిలేషన్ గొట్టాలకు తప్పనిసరిగా నెట్‌లు కట్టుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించేందుకు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చురుకుగా పాల్గొనాలని కోరారు. కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ "నా" కాకుండా "మన" అనే బాధ్యతతో ప్రతి ఒక్కరూ దోమల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర రెడ్ క్రాస్ అధ్యక్షుడు వైడి రామారావు నగర అభివృద్ధి కార్యక్రమాలకు సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, కాలనీ ప్రతినిధులు,మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 25న జరిగే మాదిగల విజయోత్సవ మహాసభ కరపత్రం ఆవిష్కరణ



**అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మాదిగల మహాకూటమి జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 25 వ.తేదీన అమలాపురం జిఎంసి బాలయోగి స్టేడియం నందు జరుగు మాదిగల విజయోత్సవ మహాసభ మరియు మాదిగల రాజకీయ ప్రాధాన్యత కొరకు జరుగు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాదిగల ఆరాధ్య దైవం పద్మశ్రీ మంద.కృష్ణ మాదిగ విచ్చేయు చున్నారు. కావున ప్రతి మాదిగ బిడ్డ ఈ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సమీపంలో బాబూ జగ్గజ్జీవాన్ రామ్ విగ్రహం వద్ద మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తోతరాముడి గోవింద్ ఆధ్వర్యంలో కరపత్రం లు విడుదల చేసిసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమలాపురంలో జరుగు మాదిగల విజయోత్సవ, రాజకీయ ప్రాధాన్యత మహా సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్, జేఏసీ చైర్మన్ ఆకుమర్తి.ఆశీర్వాదం మాదిగ, మాదిగ జెఏసి ప్రధాన కార్యదర్శి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ హెచ్ ఆర్ డి సభ్యుడు నేదునూరి వీర్రాజు, నవ్యాంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి పెదపూడి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీ ఎస్ నాయకులు గంపల సత్య ప్రసాద్,మండల ఎంపిటిసి ల సమాఖ్య అధ్యక్షులు నేదునూరి వెంకటరమణ బాబు, ముమ్మిడివరపు సోమేశ్. ఎన్ డిఏ కూటమి నాయకులు నాయకులు బొమ్ము బాలరాజు. ఈత కోట సత్య నారాయణ. మల్లవరపు వెంకన్న. నేదునూరి పెద్ది రాజు చుట్టాగుళ్ళ సత్తిబాబు, నేదునూరి వెంకటరమణ. ఈతకోట సురేష్. ఆకుమర్తి రమేష, దుర్గ రావు, సిర్రా హరి బాబు, లోకల్ మహేష్. ఈత కోట నాగరాజు. చెట్ల రవి, నవుండ్రు రమణ, మంద తాతారావు, మంద గంగాధర్. తవీటికి వీరస్వామి. దిగుమర్తి సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన కిక్‌బాక్సర్ నిహారిక

- రెండు బంగారు, ఒక రజత పతకం సాధన
- అభినందించిన వాసంశెట్టి సత్యం



**రామచంద్రపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**న్యూఢిల్లీలోని కేడి జాదవ్ ఇండోర్ స్టేడియం లో ఈ నెల 4 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించిన ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్––2026 పోటీల్లో రామచంద్రపురానికి చెందిన కారుమూరి లేక నిహారిక ప్రతిభ చాటింది.వివిధ విభాగాల్లో రెండు బంగారు, ఒక రజత పతకాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో రామచంద్రపురం ఖ్యాతిని నిలబెట్టింది.కిక్ లైట్, ఫైట్ లైట్ కాంటాక్ట్ విభాగాల్లో రెండు బంగారు పతకాలు, క్రియేటివ్ ఫామ్ వెపన్ విభాగంలో ఒక రజత పతకం సాధించింది. పోటీల్లో ఎనిమిది దేశాలు సహా భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 1200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేతలకు సంతోష్ అగర్వాల్ (ఆల్ ఇండియా ప్రెసిడెంట్, ఇండియా కిక్ బాక్సింగ్ అసోసియేషన్) చేతుల మీదుగా పతకాలు అందజేశారు.

తాను గెలుచుకున్న పతకాలతో నిహారిక సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంను మర్యాద పూర్వకంగా కలుసుకోగా, ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆమెకు శిక్షణ ఇచ్చిన మాస్టర్ బికే రత్నం, సీనియర్ కోచ్ అంజనీ కుమార్, ఎస్. వెంకటేష్‌లను కూడా అభినందించారు.

సత్యం వాసంశెట్టి ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు,తనకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ మరియు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంకు నిహారిక, ఆమె తల్లి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేసింది.

## దేశీ విత్తనాలపై అవగాహన పెంచుకోవాలి


విజయరామ్, ప్రకృతి వ్యవసాయ ప్రచారకులు



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 14;**రైతులు ప్రకృతి వ్యవసాయంతో పాటు దేశీ విత్తనాలపై కూడా అవగాహన పెంచుకోవాలని ప్రముఖ ప్రకృతి వ్యవసాయ వేత్త విజయరామ్ తెలిపారు. చొప్పెల్ల కర్రా సూర్యప్రకాష్ వరి పొలంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల నుంచి వచ్చిన ప్రముఖ ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు. భారతదేశంలో 2 లక్షల దేశీ వరి విత్తనాలు ఉండేవని, ప్రస్తుతం 5 వేల దేశీ వరి విత్తనాలు మాత్రమే మిగిలి ఉన్నాయని వాటిని మనం కాపాడుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయం మన జీవనవిధానమని ఆయన అన్నారు. రసాయన వ్యవసాయం నుంచి అందరూ బయటకు రావాల్సిన ఉందని అన్నారు. రాజీవ్ దీక్షిత్, సుభాష్ పాలేకర్ లు 40 లక్షల ప్రకృతి వ్యవసాయదారులను తయారుచేశారని ఆయన తెలిపారు.మిశ్రమ వ్యవసాయంతో మరింత మేలు జరుగుతుందన్నారు. వారానికి కనీసం రెండు, మూడు గంటలు అయినా సమాజానికి సమయం కేటాయించాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకొని ఎవరి కుటుంబానికి సరిపడా కూరగాయలు అయినా వారే పండించుకునేలా అవగాహన పెంచుకోవాలని ఆలమూరు ఏడీఏ డా.సి.హెచ్. కె.వి.చౌదరి అన్నారు. కార్యక్రమంలో కపిలేశ్వరపురం ఏవో బలుసు రవి, ఆలమూరు కపిలేశ్వరపురం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలేశ్వరం శివాలయాల్లో మహాశివరాత్రి కి ఏర్పాట్లు పూర్తి.








**ఏలేశ్వరం, పెన్ పవర్, ఫిబ్రవరి 14:** మండల పరిధిలోని పలు గ్రామాల శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీలు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను పూర్తి చేశారు. మర్రి వీడు గ్రామపంచాయతీ పరిధిలో పాతకంబాలపాలెంలో పురాతన శివాలయ, జె. అన్నవరం గ్రామంలో, తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే తూర్పు లక్ష్మీపురంలో నిర్మించిన నూతన ఆలయంలో, రమణయ్యపేటలో నిర్మించబడిన శివాలయంలో, లింగంపర్తి, పేరవరం, పెద్దనాపల్లి, యర్రవరం, తిరుమాలి గ్రామాల్లో శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశారు. ఏలేరు నది తీరాన దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీరామలింగేశ్వర స్వామివారి ఆలయంలో అంగరంగ వైభవంగా విద్యుత్ దీపాలంకరణ, పూల తోరణాలతో ఆలయాన్ని అత్యంత సుందరంగా చర్చిదిద్దారు. ఈ ఆలయానికి మహాశివరాత్రి పర్వదినానికి స్వామివారిని సేవించడానికి వేలాది మంది భక్తులు ఏలేశ్వరం మండలం తో పాటు గిరిజన మండలాల గ్రామాల ప్రజలు, మైదాన ప్రాంత గ్రామాల ప్రజలు భారీ ఎత్తున తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ స్త్రీలకు ప్రత్యేక స్నాన ఘట్టాలు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. నగర పంచాయతీ అధికారులు నాయకులు గత రెండు రోజులుగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో దైవ దర్శనానికి పొడవైన భారీ కేట్ లు నిర్మించారు. గుడి ప్రాంగణంలో,స్నాన ఘట్టాల వద్ద ఏ విధమైన తొక్కిసలాట జరగకుండా ఉండేందుకు పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఆలయం వెలుపల, లోపల ఉపాలయాలకు ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరణ లు , స్వామివారి, ఉపాలయాల భక్తులు దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేశారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నిర్వహింపబడే స్వామివారి లింగోద్భవ కాలంలో రుద్రాభిషేకం, రాత్రి 7-10 నిమిషముల నుండి శ్రీ రాజరాజేశ్వరీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి పుల్లేటికుర్తి వెంకటేష్, అమృతవల్లి దంపతులచే దివ్య కళ్యాణం నిర్వహించబడునని ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ తెలిపారు. భక్త జనావళి యావన్మంది స్వామివారి కల్యాణ మహోత్సవం, అనంతరం జరిగే జాతర తీర్థ మహోత్సవాల్లో పాల్గొనవలసిందిగా కోరారు.

ఇది ఇలా ఉండగా పట్టణంలో ప్రధాన రహదారుల వెంట స్వచ్ఛంద సేవా సంస్థలు, వర్తక వ్యాపారస్తులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, హిందూ, ముస్లిం సంస్థలు భక్తులకు మజ్జిగ, అల్పాహారం, మధ్యాహ్నం భోజనాలు ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేశారు.



## మహాశివరాత్రి బందోబస్తుపై సమీక్ష





**సామర్లకోట, పిఠాపురంలో ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ జి. బిందు మాధవ్**

**కాకినాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 14:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ముఖ్య శైవక్షేత్రాలకు భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జి. బిందు మాధవ్, ఐపీఎస్ సామర్లకోట మరియు పిఠాపురం ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు.

సామర్లకోటలోని కుమారరామ భీమేశ్వర స్వామి ఆలయం మరియు పిఠాపురంలోని శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం వద్ద క్యూలైన్లు, ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ సదుపాయాలు, సీసీటీవీ నిఘా, భక్తుల రద్దీ నియంత్రణ, అత్యవసర సేవల సమన్వయం, ఫైర్ సేఫ్టీ చర్యలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.భక్తులు పోలీసు శాఖకు సహకరించి ట్రాఫిక్ నియమాలు పాటించాలని, అను మానాస్పద విషయాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ కోరారు.

## చిల్లంగి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద భారీ అన్నదానం.

-స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదములు స్వీకరించిన భక్తులు.





**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 14:** కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహించారు.శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి చిల్లంగి, కిర్లంపూడి,జగపతినగరం గ్రామాలతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడమే కాకుండా అన్న ప్రసాదములు స్వీకరించారు. శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, గొప్ప ఆధ్యాత్మిక వేత్త సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి వారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమానికి పలువురు భక్తులు అందిస్తున్న సహాయ సహకారాలు అభినందనీయమన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం చాలా సంతోష దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.


Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# పుల్వామా అమరవీరులకు ఆదిత్య విద్యార్థుల అశ్రు నివాళి




**బ్లాక్ డేగా నిర్వహించిన కార్యక్రమం**

**కాకినాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**లక్ష్మీనారాయణ నగర్‌లోని ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో పుల్వామా అమరవీరులకు ఘన నివాళులు అర్పించినట్లు అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు తెలిపారు. 2019 ఫిబ్రవరి 14న జమ్మూకాశ్మీర్‌లోని పుల్వామా వద్ద సీఆర్పీఎఫ్ జవాన్లపై జరిగిన ఉగ్రదాడిలో వీరమరణం పొందిన జవాన్లకు శాంతి కలగాలని విద్యార్థులు ప్రార్థించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ,ఇలాంటి అమానవీయ దాడులు పునరావృతం కాకూడదని అన్నారు. ఫిబ్రవరి 14ను బ్లాక్ డేగా నిర్వహిస్తూ క్యాండిల్స్ వెలిగించి నివాళులు అర్పించారు. అనంతరం "జై జవాన్" నినాదాలతో విద్యార్థులు వీర జవాన్లను స్మరించారు. పోస్టర్ ప్రదర్శనలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్ర మాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు,వాలంటీర్లు పాల్గొన్నారు.




# ప్రకృతి వైపరీత్యాల్లో జాగ్రత్తలపై అవగాహన కల్పించిన ఎన్డీఆర్ఎఫ్.

**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**ప్రకృతి వైపరీత్యాలు, జాతీయ విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, (ఎన్.డి.ఆర్.ఎఫ్) బృందాలు శనివారం కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామ పంచాయతీ వద్ద ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించారు.అనంతరం అత్యవసర ప్రమాద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించారు యంత్రాలు వాడే విధానం వాటి ఫలితాలు పై డెమో ఇచారు. జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఆదేశాలు మేరకు విజయవాడ కు చెందిన పదవ బెటాలియన్ వీవీ ఎన్ ప్రసన్న కుమార్, ఇన్ స్పెక్టర్ సుశాంత్ కుమార్ ఆధ్వర్యంలో బెహరా బృందాలు గ్రామస్తులకు డెమో నిర్యహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సత్య దేవి,ఏపిఎమ్, శరకణం వేదకుమారి, వీఆర్వో ప్రసాద్, రివెన్యూ సిబ్బంది ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.




# బీసీ సింహగర్జన మహాసభను జయప్రదం చేయాలి.

- బీసీవై పార్టీ ప్రత్తిపాడు నియోజవర్గ కన్వీనర్ గొంప శివకుమార్ యాదవ్.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**బీసీల హక్కుల సాధన కోసం, వారిపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈ నెల 22 న నిర్వహించనున్న 'బీసీ సింహ గర్జన' మహాసభను విజయవంతం చేయాలని భారత చైతన్య యువజన పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం కన్వీనర్ గొంప శివకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పోతులూరు, వాకపల్లి, ధర్మవరం గ్రామాల్లో ఈనెల 22న విజయవాడలో జరిగే బీసీ సింహగర్జన మహాసభకు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ నాయకత్వంలో విజయవాడ-గుంటూరు మధ్య గల నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఈ భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. బీసీలపై దాడులు, మోసపూరిత రాజకీయాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి బీసీ యువత, రైతులు, అణగారిన వర్గాలు వేలాదిగా తరలివచ్చి బీసీల సత్తా చాటాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కోన గంగాధర్, మడబాల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# తామరాడలో జగ్గంపేట నియోజకవర్గం జనసైనికుల ఆత్మీయ సమావేశం



**-తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతంపై ప్రత్యేక చర్చ**

**కిర్లంపూడి, పెన్ పవర్ ఫిబ్రవరి 14:** కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గం స్థాయి ముఖ్యమైన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతానికి అవసరమైన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.జగ్గంపేటలో జనసేన పార్టీ బలంగా ఉన్నదని నాయకులు తెలిపారు. కార్యకర్తల ఐక్యత, ప్రజల మద్దతు, యువతలో పెరుగుతున్న స్పందన పార్టీకి ప్రధాన బలం అని పేర్కొన్నారు. ఈ బలాన్ని మరింత విస్తరించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, తామరాడ ఎంపీటీసీ గోకాడ రాజా, రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, జిల్లా కార్యదర్శి సూరంపాలెం బాలు, జిల్లా ప్రోగ్రామ్ ఇంచార్జ్ రామకుర్తి నరసింహం, కిర్లంపూడి మండల అధ్యక్షులు గంధం ప్రభాకర్, ఐటి కోఆర్డినేటర్ అరిణి రాజేష్ గండేపల్లి జనసేన నాయకులు మేడి బోయిన శ్రీను, కుంచె కోటి, జగ్గంపేట మండల అధ్యక్షుడు మరిసే శ్రీరామకృష్ణ, జగంపేట టౌన్ అధ్యక్షుడు గవర సుధాకర్, గండేపల్లి మండల అధ్యక్షుడు గోన శివ, కిర్లంపూడి మండల ఉపాధ్యక్షులు సత్యం శెట్టి గణేష్,నీటి సంఘం చైర్మన్ కాకిలేటి బాబ్జి, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ బోర్డ్ మెంబర్లు పిడుగు జయబాబు, మడుగుల బాబ్జి,ఎల్లపు దొరబాబు, పాబోలు స్వామి, మాదారపు వీరబాబు, ఎలుబండి శివ,దాడిచిన బుజ్జి, పల్లా ప్రసాద్, సద్గురు మూర్తి, పదిలం.మురళీకృష్ణ,దోసపాటి సుబ్బారావు, గంటా తేజ, కురుమల్ల.నాగేశ్వరావు,జి నాని, గ్రంధి.సుబ్రహ్మణ్యం,విష్ణు,గంధం శ్రీను, కుంచె రాజు, గోకేడ ప్రసాద్, పాలెం బాబీ, గోకేడ రమణ,వెంకన్నబాబు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ స్థాయిలో జనసైనికులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

- జైలు శిక్షలు తప్పవు
- జిల్లా ఎస్పీ బిందు మాధవ్



**కాకినాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 14:**కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా డ్రంకెన్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం లక్ష్యంగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు పేర్కొన్నారు.గత వారం రోజులలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో మొత్తం 102 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిలో 65 మందికి సంబంధిత న్యాయమూర్తులు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.6,50,000 జరిమానా విధించగా, మరో 37 మందికి 2 నుండి 10 రోజుల వరకు జైలు శిక్షలు విధించారు.జిల్లాలో డ్రంకెన్ డ్రైవింగ్ తనిఖీలు ఇకపై మరింత ముమ్మరంగా ప్రతిరోజూ కొనసాగుతాయని ఎస్పీ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, కుటుంబ సభ్యులు కూడా అప్రమత్తంగా ఉండి ఇటువంటి చర్యలను నిరోధించాలని విజ్ఞప్తి చేశారు.ట్రాఫిక్ నిబంధనలను గౌరవిస్తూ బాధ్యతతో వ్యవహరించి నప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ఎస్పీ స్పష్టం చేశారు.

# మార్చిలో జిల్లాలో పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర

**కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంట్ కో - ఆర్డినేటర్ టీ.కే విశ్వేశ్వర రెడ్డి, నగర అధ్యక్షులు బాలేపల్లి మురళిధర్ పిలుపు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఫిబ్రవరి 14:**



మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడాన్నీ నిరసిస్తూ పైపిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి జిల్లాలో చేసే ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర ను విజయవంతం చెయ్యాలని కాంగ్రెస్ పార్టీరాజమండ్రి పార్లమెంట్ కో - ఆర్డినే టర్ టీ.కే విశ్వేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి నగర అధ్యక్షులు బాలేపల్లి మురళిధర్ పేర్కొన్నారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలేపల్లి మురళిధర్ అధ్యక్షతన స్థానిక పేపర్ మిల్ ఎదురుగా ఉన్న శ్రీకృష్ణ సాయి కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీకే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి జీ రాంజీ పేరు పెట్టడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి చేస్తున్న కుటిల రాజకీయాలను ప్రజల్లో ఎండగట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు .పీసీసీ అధ్యక్షురాలు చేపట్టిన యాత్ర గ్రామీణ ప్రాంతాలైన దుద్దుకూరు, కడియపు లంక గ్రామాల్లో బహిరంగ సభ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు . మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గతంలో 90 శాతం నిధులు కేంద్రం భరిస్తే, 10 శాతం నిధులు రాష్ట్రాలు భరించే వన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం, కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు భరించాల్సి రావడం రాష్ట్రాలకు పెను భారంగా మారుతుందన్నారు. ఉపాధి హామీ పథకం సవరించి అమలు చేయడం వలన రాష్ట్రాలకు కలిగే నష్టాలను వివరిస్తూ మార్చి నెలలో తూర్పుగోదావరి జిల్లాలో పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి చేపట్టిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర ఉంటుందన్నారు. ఈ యాత్రను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా తూర్పుగోదావరి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు ఉందని ఈ నేపథ్యంలో జిల్లాలో పిసిసి అధ్యక్షురాలు పర్యటన ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్యకర్తలు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. పార్టీ నగర అధ్యక్షులు బాలేపల్లి మురళిధర్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని రాష్ట్ర ముఖ్యమంత్రిగా షర్మిలారెడ్డిని గెలిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నామన్నారు. పిసిసి అధ్యక్షులు షర్మిల రెడ్డి యాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతా శారద, డాక్టర్ వడియార్, డాక్టర్ రాజశేఖర్, ఎండి షరీఫ్, కాటం రవి, వివిధ నియోజవర్గాల కోఆర్డినేటర్లు, మండల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికజ్ఞానానికి ప్రతీక మహా శివరాత్రి.

- శాప్ డైరెక్టర్ జగదీశ్వరి.



**పోలవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 14.** అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి ఆధ్యాత్మిక జ్ఞాన దీపాన్ని వెలిగించేదే మహాశివరాత్రి అని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నిర్వాహకురాలు జగదీశ్వరి అన్నారు. శనివారం ఆమె ముందుగానే రాష్ట్ర ప్రజానీకానికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం హిందువులకు ఎంతో శ్రేష్టమైందన్నారు. ప్రతి ఒక్కరు నిర్మలమైన భక్తితో స్వామివారి ని సేవించడం ఆనవాయితీ అన్నారు. జగతికి అమ్మ అయిన పార్వతి సమేతంగా శివుని ధ్యానిస్తే సర్వపాపాలు తొలగి పోతాయి అన్నారు. శివనామ స్మరణం సర్వ పాప హరణం కాబట్టి శివరాత్రి రోజు ప్రతి ఒక్కరు శివ నామాన్ని పటిస్తూ ఉండాలని కోరారు. ఆ దేవదేవుడైన శివయ్యఆశీస్సులు రాష్ట్ర ప్రజానీకానికి పుష్కలంగా ఉండాలని ప్రజలంతా సుఖ శాంతులు, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని జగదీశ్వరి కోరారు.

# టీ20 వరల్డ్ కప్‌లో అరుదైన రికార్డు... ఫిఫ్టీ బాదిన పెద్ద వయస్కుడిగా కలీమ్

**టీ20 ప్రపంచకప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించిన ఆమిర్ కలీమ్**

**44 ఏళ్ల వయసులో హాఫ్ సెంచరీ చేసిన అత్యంత పెద్ద వయస్కుడిగా రికార్డు**

**ఐర్లాండ్‌పై 28 బంతుల్లో 50 పరుగులు చేసిన ఒమన్ ఆల్ రౌండర్**

**ఆమిర్ రికార్డు ఇన్నింగ్స్ ఆడినా మ్యాచ్‌లో ఓడిపోయిన ఒమన్**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఒమన్ ఆల్ రౌండర్ ఆమిర్ కలీమ్ టీ20 ప్రపంచకప్ చరిత్రలో తన పేరును లిఖించుకున్నాడు. టీ20 ప్రపంచకప్‌లో హాఫ్ సెంచరీ చేసిన అత్యంత పెద్ద వయస్కుడిగా శనివారం రికార్డు సృష్టించాడు. ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. ఆమిర్ కలీమ్ వయసు 44 ఏళ్ల 86 రోజులు. సింహళీస్ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో, ఐర్లాండ్ నిర్దేశించిన 236 పరుగుల భారీ లక్ష్యఛేదనలో ఒమన్ తరఫున ఆమిర్ ఇన్నింగ్స్ ప్రారంభించాడు. కేవలం 28 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్ల సహాయంతో 50 పరుగులు పూర్తి చేశాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా, హమ్మద్ మిర్జాతో కలిసి 73 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. అయితే, బారీ మెక్‌కార్తీ వేసిన పదునైన బౌన్సర్‌కు ఔటయ్యాడు. ఈ హాఫ్ సెంచరీతో, తన సహచర ఆటగాడు మహ్మద్ నదీమ్ నెలకొల్పిన రికార్డును ఆమిర్ అధిగమించాడు. ఇదే టోర్నమెంట్‌లో శ్రీలంకపై నదీమ్ 43 ఏళ్ల 161 రోజుల వయసులో హాఫ్ సెంచరీ చేసి ఈ రికార్డును నెలకొల్పాడు. ఈ జాబితాలో శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య (39 ఏళ్ల 345 రోజులు) మూడో స్థానంలో ఉన్నాడు.

ఆమిర్ రికార్డు ఇన్నింగ్స్ ఆడినప్పటికీ, ఒమన్ జట్టును గెలిపించలేకపోయాడు. అతను ఔటైన తర్వాత ఒమన్ ఇన్నింగ్స్ కుప్పకూలింది. 18 ఓవర్లలో 139 పరుగులకే ఆలౌట్ కావడంతో ఐర్లాండ్ 96 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇటీవలే టీ20 ప్రపంచకప్‌లో పాల్గొన్న అత్యంత పెద్ద వయస్కుడిగా కూడా ఆమిర్ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే.

# దీదీబాదుడుకు బ్రేక్.. టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్‌శ్రీ రాయనున్న వైభవ్ సూర్యవంశీ !



**హైదరాబాద్ పెన్ పవర్:** అతను బ్యాట్ పడితే సిక్సరే. స్పిన్ బౌలింగ్ అయినా.. పేస్ బౌలింగ్ అయినా.. ఈ చిచ్చరపిడుగుకు తెలిసిందల్లా అటాకింగ్ బ్యాటింగ్ ఒక్కటే. బ్యాట్ పడితే బాదుడే. ఫాస్టెస్ట్ సెంచరీల స్పెషలిస్ట్. ప్రత్యర్థి జట్టు బౌలర్లకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్న యువ తేజం వైభవ్ సూర్యవంశీ పదో తరగతి పరీక్షలు రాయడానికి ప్రిపేర్ అవుతున్నాడు.

బ్యాట్‌ఎకు రెస్ట్ ఇచ్చి పుస్తకాలను ముందేసుకుని కుస్తీ పడుతున్నాడు. ఫిబ్రవరి 17వ తేదీ నుంచి బీహార్‌శ్రీలో టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ జరగబోతున్నాయి. బీహార్‌శ్రీలోని సమస్తిపూర్ పోడార్ ఇంటర్నేషనల్ స్కూశ్రీలో వైభవ్ సూర్యవంశీ టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ రాయబోతున్నాడు. క్రికెట్ ప్రపంచానికి కొన్నాళ్లు దూరంగా.. పెన్నూపుస్తకాలకు దగ్గరగా సూర్యవంశీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నాడు. అకడమిక్ పిచ్‌శ్రీలో సిక్సులు, ఫోర్లు కొట్టాల్సిన టైమొచ్చింది. క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ తమ పాఠశాలలో 10వ తరగతి బోర్డు పరీక్షలకు హాజరు కానున్నాడని పోడార్ ఇంటర్నేషనల్ స్కూ ప్రిన్సిపాల్ తెలిపారు. అతనికి ఇప్పటికే అడ్మిట్ కార్డు అందిందని, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ అతనిని చూసేందుకు ఉత్సాహంగా ఉన్నారని చెప్పారు. అయితే, అతను ఇప్పటికీ విద్యార్థేనని.. పరీక్షకు హాజరు కానున్నందున.. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తాము ఏర్పాట్లు చేశామని స్కూల్ ప్రిన్సిపాల్ చెప్పారు. ఇది క్రికెట్ పిచ్ కాదు, అకడమిక్ పిచ్ అని గుర్తుచేశారు. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో అందరినీ సమానంగా చూస్తామని.. అన్ని సౌకర్యాలు అందరికీ ఒకేలా ఉంటాయని ప్రిన్సిపాల్ నీల్ తెలిపారు.

# ఇలా చేస్తే పక్కా భారత్ ఓడిపోతుంది.. పాక్ జట్టుకి షాహిద్ అఫ్రిది కీలక సూచనలు





**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ 2026లో కొలంబోలో రేపు ( ఫిబ్రవరి 15న) జరగనున్న భారత్ పాకిస్థాన్ హై-వోల్టేజ్ మ్యాచ్‌కు ముందు పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది కీలక సూచనలు చేశారు. ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే పెద్ద షాట్లు లేదా షాకింగ్ ప్లేయర్ అవసరం లేదు, కేవలం బేసిక్స్‌ను సరిగ్గా పాటిస్తే సరిపోతుందని అన్నారు. పాకిస్థాన్ జట్టులో మంచి డెప్త్ ఉంది.. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ఈ మూడు విభాగాల్లో తక్కువ తప్పులు చేయడమే మన జట్టు విజయానికి ముఖ్యం అని స్పష్టం చేశారు. తప్పులు అందరూ చేస్తారు.. కానీ తక్కువ తప్పులు చేసే జట్టు మాత్రమే గెలుస్తుంది అని పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది తెలిపారు. బ్యాటింగ్ విషయానికి వస్తే, మొదటి వికెట్లు పడినా భయపడాల్సిన అవసరం లేదు.. మిడిల్ ఆర్డర్ లో మంచి బ్యాటర్లు ఉండటంతో జట్టు తిరిగి నిలబడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఇన్నింగ్స్ ఆరంభంలో జాగ్రత్తగా ఆడి స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లాలి.. చివరి ఓవర్లలో పవర్ హిట్టింగ్ తో పరుగుల వేగం పెంచాలని అఫ్రిది సూచించారు. ప్రత్యేకంగా పాకిస్థాన్ జట్టు ఓపెనర్లకు షాహిద్ అఫ్రిది ఓ సలహా ఇచ్చారు. రన్ రేట్ పెంచే ప్రయత్నం చేయాలి కానీ తొందరపడి వికెట్లు కోల్పోవద్దని హెచ్చరించాడు. జట్టు సమతుల్యంగా ఆడితే మంచి ఆరంభం దక్కుతుందని పేర్కొన్నాడు. మొత్తానికి, షాహిద్ అఫ్రిది చెప్పిన ప్రకారం, భారీ షాట్ల కంటే కూడా బేసిక్ అంశాల్లో పటిష్టంగా ఉండటం వలన ఇలాంటి కీలక మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించడానికి ఈజీ అవుతుందని క్రికెట్ విశ్లేషకులు తెలియజేస్తున్నారు.

# హీట్ పెంచిన సంయుక్త.. అందాలతో అదరహో అనిపిస్తూ!



**ఈ చిత్రాలలో దిశా పటాని చాలా స్టైలిష్‌గా ఉంది**

ఇటీవల కాలంలో హీరోయిన్స్ ఒకరి తర్వాత ఒకరు సోషల్ మీడియాలో గ్లామర్ వలకబోస్తూ తమ పాపులారిటీ సంపాదించుకుంటున్నారు. అందులో భాగంగానే తన అందంతో, అమాయకత్వంతో ఒకప్పుడు కట్టు బొట్టుతో సాంప్రదాయంగా కనిపించిన హీరోయిన్స్.. ఇప్పుడు ఏకంగా గ్లామర్డోస్ పెంచేసి హీట్ పుట్టిస్తూ అందాలతో అదరహో అనిపిస్తుంది .ఆమె ఎవరో కాదు



అందాల తార సంయుక్త మీనన్. పవన్ కళ్యాణ్, రానా కాంబినేషన్లో వచ్చిన భీమ్లా నాయక్ సినిమాతో రానా సరసన హీరోయిన్గా తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. ఆ తర్వాత బింబిసారా సినిమాలో పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించి మెప్పించింది. ఇక ఈ మధ్యకాలంలో వరుస పెట్టి అవకాశాలు అందుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్న సంయుక్త మీనన్.. తాజాగా గ్లామర్ డోస్ పెంచేసి సోషల్ మీడియా ద్వారా కొన్ని ఫోటోలను పంచుకుంది. స్లీవ్ లెస్.. ఫ్రంట్ డీప్ వీక్ కలిగిన బ్లాక్ అనార్కలి డ్రెస్ ధరించిన ఈమె అందులో సైడ్ కట్ అందాలతో అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేసింది. ఎప్పుడు చీరకట్టులో కనిపించే సంయుక్త మీనన్ ఇలా హీట్ పెంచుతోంది ఏంటి అంటూ అభిమానులు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి అయితే సంయుక్త మీనం షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇది చూసిన అభిమానులు.. నన్ను పెళ్లి చేసుకుంటావా అని ఒక అభిమాని అడిగితే.. ఇంకొకరు నీ అందానికి ఎంతటి వారైనా ఫిదా అవ్వాల్సిందే అంటూ కామెంట్ చేస్తున్నారు. మొత్తానికైతే ఇలా ఈమె అందాలపై అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూ ఉండడం గమనార్హం. సంయుక్త మీనన్ చివరిగా తెలుగులో శర్వానంద్ తో కలిసి నారి నారి నడుమ మురారి సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఇందులో సాక్షి వైద్య మరో హీరోయిన్గా నటించిన విషయం తెలిసిందే. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈ సినిమా సరైన థియేటర్లు దొరకక కలెక్షన్లు సొంతం చేసుకోలేదు కానీ కంటెంట్ పరంగా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇటు అమెజాన్ ప్రైమ్ వేదికగా ఓటీటీ స్ట్రీమింగ్ కి కూడా వచ్చేసింది. ఇక్కడ ఆడియన్స్ను అలరిస్తున్నట్లు సమాచారం.సంయుక్త తదుపరి చిత్రాల విషయానికి వస్తే.. ఈ ఏడాది సంక్రాంతికి మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. నిఖిల్ సిద్ధార్థ హీరోగా నటిస్తున్న స్వయంభూ సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. హిస్టారికల్ జానర్ లో వస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే నెలకొన్నాయి. మరొకవైపు విజయ్ సేతుపతి, పూరీ జగన్నాథ్ కాంబినేషన్లో వస్తున్న సినిమాలో కూడా ఈమె హీరోయిన్గా అవకాశాన్ని అందుకుంది. అంతేకాదు ది బ్లాక్ గోల్డ్ అనే ఉమెన్ సెంట్రిక్ యాక్షన్ మూవీలో కూడా సంయుక్త నటిస్తోంది. ఒకవైపు వరుస చిత్రాలతో బిజీగా ఉంటూనే మరొకవైపు ఆడియన్స్ ను అలరించడానికి ఇలా సోషల్ మీడియా వేదికగా అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటుంది సంయుక్త.



**మడోన్నా సెబాస్టియన్ యొక్క పూల సెరినిటీ: ఎ డ్రీమీ ఎస్కేప్**

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com